క్లుప్తంగా...

నియామకం



నియామక పత్రాన్ని అందుకుంటున్న అనిల్‌కుమార్

మల్లాపూర్: తెలంగాణ పేదల ఆర్థిక రాజ్యాధికార సమితి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యూత్ అధ్యక్షుడిగా నాచారం ఎర్రకుంటకు చెందిన శ్రీమూర్తి అనిల్‌కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం తెలంగాణ పేదల ఆర్థిక రాజ్యాధికార సమితి(టీఆర్‌పీఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు సింగారం ప్రేమ్‌కుమార్ నియామకపు ఉత్తర్వులను అందజేశారు. అనంతరం శ్రీమూర్తి అనిల్ కుమార్ మాట్లాడుతూ మేడ్చల్ జిల్లాలో పేదల ఆర్థిక రాజ్యాధికార సమితి బలోపేతానికి తనవంతు కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకంతో పదవి ఇచ్చిన రాష్ట్ర, జిల్లా, కమిటీ ప్రతినిధులకు సింగారం ప్రేమ్‌కుమార్, గాల్‌రెడ్డి, రాజ్‌కుమార్, ఉమేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ముగిసిన సమ్మర్ క్యాంపు



కుషాయిగూడ: వేసవిలో ఏర్పాటు చేసే సమ్మర్ క్యాంపులతో పిల్లల్లో దాగి ఉన్న ప్రతిభ వెలికివస్తుందని జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ బి.బలరామారావు అన్నారు. కుషాయిగూడలో డీవైఎస్ఓ ఆధ్వర్యంలో మే 1న ప్రారంభమైన వాలీబాల్ సమ్మర్ కోచింగ్ క్యాంపు బుధవారం ముగిసింది. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై క్యాంపులో శిక్షణ పొందిన వారిని అభినందించారు. జిల్లావ్యాప్తంగా ఏర్పాటు చేసిన సమ్మర్ క్యాంపుల్లో ప్రతిభ కనబర్చిన వారికి ప్రోత్సాహం అందిస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి ధన్‌పాల్‌రెడ్డి, వాలీబాల్ అసోసియేషన్ జిల్లా జాయింట్ సెక్రటరీ జి.రమేష్‌రెడ్డి, కోచ్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

8 నుంచి మల్లారెడ్డి ట్రోఫీ సీజన్-2 క్రికెట్ పోటీలు

కీసర: కీసర మండలంలో జూన్ 8, 9, 10వ తేదీల్లో మల్లారెడ్డి ట్రోఫీ సీజన్-2 క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు తటాకం భానుశర్మ తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన యువత ఈ క్రికెట్ పోటీల్లో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. వివరాలకు ఫోన్: 98488 17732, 97053 93630.

నోటరీ ప్లాట్ల చీటింగ్ కేసులో ఇద్దరి అరెస్ట్

జవహర్‌నగర్: నోటరీ ప్లాట్ల చీటింగ్ కేసులో ఇద్దరు నిందితులు అరెస్ట్ అయిన ఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. జ్యోతి కాలనీకి చెందిన లక్ష్మణ్(52), అతడి కుమారుడు పవన్(26)లు 2019లో జవహర్‌నగర్‌లోని సర్వే నెంబర్-697, 808, 809లో ఉన్న ప్లాట్లను ఖమ్మంజిల్లాకు చెందిన రమాదేవికి విక్రయించారు. కొన్ని రోజుల తర్వాత రమాదేవి కొన్న స్థలం వద్దకు వెళ్లడంతో అక్కడ గతంలోనే ప్లాట్లు కొన్నవారు ఉన్నారు. దీంతో రమాదేవి ప్లాట్లు అమ్మిన లక్ష్మణ్‌ను నిలదీయడంతో డబ్బులు తిరిగి చెల్లిస్తామంటూ చెప్పి తిరుగుతూ మోసం చేశారు. దీంతో ఆమె జవహర్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. విచారణ చేపట్టిన పోలీసులు లక్ష్మణ్, పవన్‌లపై చీటింగ్ కేసు నమోదు చేశారు. ఈ నెల 29వ తేదీన లక్ష్మణ్ కోర్టులో లొంగిపోగా, పవన్‌ను బుధవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

మేడ్చల్‌రూరల్: సీఎం సహాయ నిధి నిరుపేదలకు వరమని గుండ్లపోచంపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ మద్దుల లక్ష్మీ అన్నారు. సీఎం సహాయనిధి లబ్ధిదారులైన ఉన్నిగోల్ల లావణ్యకు రూ.42,500, డి.వేణుకు రూ.32,500ల చెక్కులను ఆమె బుధవారం లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు జైపాల్‌రెడ్డి, బలరాజ్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఆమెకు అండగా..

- ఉప్పల్‌లో ముస్తాబవుతున్న మహిళా పోలీస్‌స్టేషన్
- నేడో రేపో ప్రారంభించనున్న హోంమంత్రి, డీజీపీ



ఉప్పల్‌లో ముస్తాబవుతున్న మహిళా పోలీస్‌స్టేషన్

ఉప్పల్: ఉప్పల్‌లో మహిళా పోలీస్‌స్టేషన్ ఏర్పాటుకు సన్నాహాలు సిద్ధమయ్యాయి. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పోలీస్ వ్యవస్థను మరింత పటిష్ఠం చేసేందుకు రాచకొండ కమిషనరేట్ పరిధిలో మరో మహిళా స్టేషన్ ముస్తాబవుతోంది. ఇప్పటికే ఉప్పల్‌లో పనులు చకాచకా సాగుతున్నాయి. నేడో రేపో ప్రారంభ వేడుకకు సిద్ధమవుతోంది. అందుకు పోలీసు ఉన్నతాధికారులు యుద్ధ ప్రాతిపదికన పనులు చేపడుతున్నారు. రాత్రి, పగలు పనులు జోరుగా సాగుతున్నాయి. మహిళలకు ఎలాంటి సమస్యలు వచ్చినా సాధారణ పోలీస్టేషన్‌లో ఫిర్యాదులు చేయాల్సి వచ్చేది. మహిళల సమస్యలు చెప్పుకునేందుకు అవస్థలు పడాల్సి వచ్చేది. ఇకనుంచి ఎలాంటి ఇబ్బంది లేకుండా మహిళలు తమ సమస్యలను నేరుగా ఫిర్యాదు చేసుకోవచ్చు. మల్కాజిగిరి, కుషాయిగూడ డివిజన్ల పరిధిలోని 11 పోలీస్ స్టేషన్ల పరిధిలోని సమస్యలను ఒక్కచోటే చెప్పుకునే వీలుగా ఉప్పల్‌లో పోలీస్‌స్టేషన్ పక్కనే గతంలో ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఉన్న పోలీస్ క్వార్టర్స్‌కు నగిషీలు చెక్కి ఈ మహిళా పోలీస్‌స్టేషన్‌ను ఏర్పాటు చేస్తున్నారు. మహిళల పట్ల జరిగే అమానుష ఘటనలు, డోమెస్టిక్ వాయిలెన్స్, గృహ హింస, అత్తమామ, భర్త వేధింపులు, వరకట్న వేధింపులు, ఈవ్ టీజింగ్, సైకాలజీ వాయిలెన్స్, బెదిరింపులు తదితర సమస్యలను చెప్పుకునేందుకు మహిళా పోలీస్‌స్టేషన్ ఉపయోగపడుతుంది.

సేవాభావంతో ఆస్పత్రులు నిర్వహించాలి

ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు



సన్‌సీడ్ ఆస్పత్రిని ప్రారంభిస్తున్న మంత్రి హరీష్‌రావు, ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి

కుషాయిగూడ: ప్రైవేటు ఆస్పత్రుల నిర్వాహకులు వ్యాపార దృక్పథంతో కాకుండా సేవాభావంతో నిర్వహించాలని రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. కుషాయిగూడ- నాగర్జుననగర్ కాలనీ మెయిన్ రోడ్డుపై ఏర్పాటు చేసిన సన్‌సీడ్ ఆస్పత్రిని బుధవారం ఆయన ఎంపీ బీబీ పాటిల్, ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో అందించే వైద్యసేవలపై నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రి చైర్మన్ డాక్టర్ అన్వేష్ మాట్లాడుతూ తనవంతుగా పేదలకు వైద్య సాయం అందించాలనే సంకల్పంతోనే ఆస్పత్రిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వైద్యం కోసం వచ్చే పేదలకు ప్రత్యేక రాయితీపై వైద్యం అందించాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జర్నలిస్టుల కుటుంబాలకు 40 శాతం రాయితీపై వైద్యం అందిస్తామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నేత బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు బొంతు శ్రీదేవి, ప్రభుదాస్, పన్నాల దేవేందర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్లు సింగిరెడ్డి ధన్‌పాల్‌రెడ్డి, పజ్జూరి పావనీరెడ్డి, ఆసుపత్రి ఎండీ డాక్టర్ తేజస్వీని, సీఈఓ రాములు, డాక్టర్ భాను చందర్, డాక్టర్ లావణ్య, డాక్టర్ నాయక్, స్థానిక నేతలు పాల్గొన్నారు.

ముగిసిన బీఎల్ఆర్ క్రికెట్ టోర్నమెంట్



విజేతలకు ట్రోఫీ అందజేస్తున్న సాయికిరణ్ యాదవ్, బండారి లక్ష్మారెడ్డి

కుషాయిగూడ: మూడు రోజులుగా హోరాహోరీగా సాగిన బీఎల్ఆర్ క్రికెట్ టోర్నమెంట్ బుధవారం ముగిసింది. ఫైనల్‌లో గాంధీనగర్, కమలానగర్ జట్లు తలపడగా గాంధీనగర్ జట్టు విజయం సాధించి విన్నర్‌గా నిలవగా కమలానగర్ జట్టు రన్నర్‌గా నిలిచింది. బుధవారం ఈసీఐఎల్ మైదానంలో జరిగిన ముగింపు వేడుకలకు సికింద్రాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ ఇన్‌చార్జి తలసాని సాయికిరణ్‌యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై బీఎల్ఆర్ ట్రస్టు చైర్మన్, బీఆర్ఎస్ సీనియర్ నేత బండారి లక్ష్మారెడ్డితో కలిసి ట్రోఫీని ప్రదానం చేశారు. విన్నర్ జట్టుకు రూ.50 వేల నగదు, రన్నర్ జట్టుకు రూ.25 వేల నగదు పురస్కారాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ యువత అన్ని రంగాల్లో రాణించాలన్నారు. యువత తలచుకుంటే సాధ్యం కానిదేదీ లేదన్నారు. యువతలో ఉత్సాహం నింపేందుకు ఇలాంటి క్రీడాపోటీలు ఎంతగానో దోహదపడతాయన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు బైరి నవీన్‌గౌడ్, గుమ్మడి జంపాల్‌రెడ్డి, నేమూరి మహేష్‌గౌడ్‌తో పాటు జొండ్ల ప్రభాకర్‌రెడ్డి, బొడిగె రాజు, సుడుగు మహేందర్‌రెడ్డి, కాసం మహిపాల్‌రెడ్డి, సాయిజెనోఖర్, ఇంద్రయ్య, ఇందిర తదితరులు పాల్గొన్నారు.

ఘన నివాళి



లక్ష్మీనర్సమ్మకు నివాళులర్పిస్తున్న కీరవాణి

బోడుప్పల్: సినీ నిర్మాత బొమ్మక్ మురళి కుటుంబ సభ్యులను బుధవారం సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి పరామర్శించారు. మురళి మాతృమూర్తి లక్ష్మీనర్సమ్మ మంగళవారం పరమపదించగా ఆమె మృతదేహానికి కీరవాణి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు.



సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

మల్కాజిగిరి: ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ వెంకటేశ్వరనగర్‌లో రూ.97 లక్షలతో చేపట్టే సీసీ రోడ్డు నిర్మాణ పనులను బుధవారం ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు స్థానిక కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్‌తో కలిసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ డివిజన్లలో అభివృద్ధి పనులు చేపట్టేముందు కార్పొరేటర్ నుంచి ప్రతిపాదనలు తీసుకుంటున్నామన్నారు. మౌలిక వసతుల కల్పనకే తొలి ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఏఈ శ్రీకాంత్, వీఐ రజనీకాంత్, నాయకులు జీఎన్వీ సతీష్‌కుమార్, పిట్టల శ్రీనివాస్, బాబు, సత్యనారాయణ, సంపత్, సత్యమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పనులను త్వరగా పూర్తిచేయాలి..

మౌలాలి: మౌలాలి డివిజన్ కమాన్ వద్ద బీటీ రోడ్డు పనులను బుధవారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పనుల్లో నాణ్యత పాటించాలని, వాహనాదారులు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ప్రేమ్‌కుమార్, జితేంద్రనాథ్, నాయకులు అమీనుద్దీన్, జీఎన్వీ.సతీష్‌కుమార్, శ్రీనివాస్, సత్తయ్య, ఆదినారాయణ, సంతోష్‌రాందాస్, శ్రీనివాస్, నవాబ్, దుర్గేష్, శ్రీనివాస్‌గౌడ్, ఫైజల్, ప్రవీణ్‌గౌడ్, శ్రీనివాస్, పాండురంగచారి, దశరథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే హన్మంతరావు

సమస్యల పరిష్కారంలో పాలకులు విఫలం

కుషాయిగూడ: ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పాలకులు విఫలమయ్యారని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రాగిడి లక్ష్మారెడ్డి విమర్శించారు. మీర్‌పేట్-హెచ్‌బీకాలనీ డివిజన్, ఎన్‌టీఆర్‌నగర్ కాలనీలో బుధవారం ఆయన ప్రజా సమస్యలపై పాదయాత్ర చేశారు. ఇంటింటికీ తిరుగుతూ మౌలిక వసతుల కల్పన, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాలనీలో డ్రైనేజీ, తాగునీటి వంటి కనీస వసతులను కల్పించలేకపోవడం బాధాకరమన్నారు. ఎక్కడికి వెళ్లినా ప్రజలు తెలంగాణ ప్రభుత్వాన్ని ఛీదరించుకుంటున్నారు. ప్రభుత్వ పథకాలు కేవలం పార్టీ వారికే పరిమితం అవుతున్నాయన్నారు. అర్హులైన పేదలకు సంక్షేమ ఫలాలు అందడం లేదన్నారు. రాష్ట్రంలో ప్రత్యామ్నాయంగ ప్రజలు కాంగ్రెస్ వైపుగా చూస్తున్నారని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కాంగ్రెస్ నాయకులు పోలేపాక అంజయ్య, రిజ్వాన్, వంజరి సంతోష్, జహీరుద్దీన్, నరేష్, పవన్‌రెడ్డి పాల్గొన్నారు.



సమస్యలను తెలుసుకుంటున్న కాంగ్రెస్ నేత రాగిడి లక్ష్మారెడ్డి

వైభవంగా బ్రహ్మోత్సవ వేడుకలు



బోడుప్పల్: పెంటారెడ్డి కాలనీలోని శ్రీమాతా నిమిషాంబదేవి 17వ వార్షిక బ్రహ్మోత్సవ వేడుకలను రెండో రోజు వైభవంగా నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు చంద్రశేఖర్‌శర్మ వెల్లడించారు. బుధవారం శ్రీమాతా నిమిషాంబదేవి ఆలయం, గణపతి, శివాలయం, శ్రీరామపరివార, ఆంజనేయ, దత్తాత్రేయ, సాయిబాబా, నవగ్రహ, ఆలయాల్లో గణపతి పూజ, పుణ్యాహవాచనం, మండప దేవతాపూజలు, శ్రీచక్రార్చన, మండప ఆరాధన, గురువుగారిచే ప్రవచనం, మంత్రపుష్పం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కామరౌతు వినోద్‌కుమార్, ప్రధాన కార్యదర్శి కొరిచర్ల అశోక్‌కుమార్, కోశాధికారి నాంపల్లి రమేష్ పాల్గొన్నారు.

ధర్నాకు హాజరు కావాలని వినతి



రామంతాపూర్: మేరు సామాజిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ నెల 3వ తేదీన ఇందిరాపార్క్ ధర్నాచౌక్ వద్ద తెలంగాణ మేరు సంఘం జాక్ ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నాకు హాజరుకావాలని ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌కు సంఘం నేతలు బుధవారం వినతిపత్రం సమర్పించారు. అందుకు ప్రభాకర్ సానుకూలంగా స్పందిస్తూ మేరు సామాజికవర్గం వారు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ధర్నాలో పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో తెలంగాణ మేరు సంఘం అధ్యక్షులు మునిగాల రాము, ప్రతినిధులు సింగు విష్ణు, మునగాల రమేష్, రుద్రంగి, కరుణాకర్, కర్నె శ్రీనివాస్, మల్లేష్, ములుగురి బుచ్చి, రాములు, కీర్తి రవీందర్ పాల్గొన్నారు.

శ్రమశక్తి అవార్డు గ్రహీతలకు సత్కారం

మల్లాపూర్: శ్రమశక్తి అవార్డు పురస్కారాలు అందుకున్న బీఆర్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి బూరుగు మారుతీరావు, కార్మిక విభాగం కాప్రా సర్కిల్ అధ్యక్షులు జి.కుర్మన్నను బుధవారం మల్లాపూర్ వార్డు కార్యాలయంలో మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి ఘనంగా సత్కారించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడారు. కార్మికుల హక్కుల కోసం పోరాడుతున్న మల్లాపూర్ వాసులను రాష్ట్ర ప్రభుత్వ గుర్తించి శ్రమశక్తి అవార్డు ఇవ్వడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు కుంటి కృష్ణ, జి.కె.రమేష్ ఉన్నారు.



శ్రమశక్తి అవార్డు గ్రహీతలను సత్కరిస్తున్న కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి

‘మెడిసిటిపై చర్యలు శుభపరిణామం’

మేడ్చల్: మండలంలోని ఘనాపూర్‌లోని మెడిసిటి మెడికల్ కళాశాలపై నేషనల్ మెడికల్ కమిషన్ చర్యలు తీసుకోవడం శుభపరిణామమని రాష్ట్ర ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షుడు రాథోడ్ సంతోష్ అన్నారు. మెడికల్ కమిషన్ కళాశాలలో ఈ సంవత్సరం అడ్మిషన్లు రద్దు చేసిన విషయం, వసతులు కల్పించని అన్ని కళాశాలలకు ఒక హెచ్చరిక అన్నారు. మెడిసిటి మెడికల్ కళాశాలలో మౌలిక వసతులు లేకపోవడంతో అడ్మిషన్లు రద్దు చేయడం మంచి పరిణామమని అన్నారు. రాష్ట్రంలో మిగతా ప్రాంతాల్లో ఉన్న మెడికల్ కళాశాలలను తనికీ చేసి వసతులు కల్పించని వాటిపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

ఘనంగా సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవం



చర్లపల్లిలో జెండా ఆవిష్కరిస్తున్న సీఐటీయూ నాయకులు

కుషాయిగూడ: సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవాన్ని బుధవారం చర్లపల్లి పారిశ్రామికవాడలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పారిశ్రామికవాడలో పలుచోట్ల కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సీఐటీయూ జెండాలను ఆవిష్కరించారు. అనంతరం సురానా చౌరస్తాలో జరిగిన కార్యక్రమానికి సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేష్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్మికుల హక్కుల సాధనకై సీఐటీయూ చేసిన పోరాటాలను గుర్తుచేశారు. కార్మిక పక్షపాతిగా కార్మికుల న్యాయమైన డిమాండ్ల సాధనకు ఇప్పటికీ పోరాడుతూనే ఉందని, కార్మిక చట్టాలు అమలు జరిగే పోరాటం సాగుతూనే ఉంటుందన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు బీవీ సత్యనారాయణ, జి.శ్రీనివాసులు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి కృషి: ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి



విగ్రహాల ప్రతిష్ఠలో ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి తదితరులు

రామంతాపూర్: డివిజన్ పరిధిలోని చిన్న చెరువు సమీపంలోని శ్రీగంగా లక్ష్మీ భవానీ ఆలయంలో బుధవారం నిర్వహించిన శ్రీవిజయ గణపతి, వల్లి దేవసేన, సుబ్రహ్మణ్య స్వామి, శివలింగంతో పాటు ధ్వజస్తంభ నవగ్రహ విగ్రహాల ప్రతిష్ఠ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భేతి సుభాష్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని దేవాలయాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ నేతృత్వంలోని టీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని యాదాద్రి, వేములవాడ, కొండగట్టు దేవాలయాలను ఎంతో అభివృద్ధి చేసిందన్నారు. గ్రేటర్‌లో ప్రతియేటా నిర్వహించే బోనాలకు అమ్మవారి ఆలయాలకు రూ.కోట్ల నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని దేవాలయాల అభివృద్ధికి ఆయా ఆలయ కమిటీలకు తన సహకారం ఎప్పటికీ ఉంటుందన్నారు. కార్యక్రమంలో గంగపుత్ర సంఘం అధ్యక్షులు ధీటి మల్లయ్య, ఆలయ కమిటీ అధ్యక్షుడు పూస సత్తయ్య, ప్రధాన అర్చకులు వెంకట రవికిరణ్, ఆలయ కమిటీ, గంగపుత్ర సంఘం సభ్యులతో పాటు టీఆర్ఎస్ నేతలు రవికుమార్, చేపల లక్ష్మి, సంతోష్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యా వలంటీర్‌కు వేతనం అందజేత



ఘట్‌కేసర్: అవుషాపూర్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉందన్న విద్యార్థుల తల్లిదండ్రుల విన్నపం మేరకు గ్రామ సర్పంచ్ కావేరి మశ్చేందర్‌రెడ్డి దంపతులు ఓ విద్యా వలంటీర్‌ను గతంలో నియమించారు. సర్పంచ్ దంపతుల సొంత డబ్బుతో వలంటీర్ మూడు నెలల వేతనం రూ.10 వేలను బుధవారం అందజేశారు. కార్యక్రమంలో వెంకట్‌రెడ్డి, ప్రవీణ్ స్థానికులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీవారి కల్యాణ మహోత్సవం

అల్వాల్: అల్వాల్ హిల్స్ ఓల్డ్ అల్వాల్‌లో వెలసిన శ్రీపద్మావతి గోదా సమేత శ్రీప్రసన్న వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో పంచమ వార్షిక ఉత్సవాలు ఘనంగా జరిగాయి. బుధవారం శ్రీపద్మావతి గోదా సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. మూలమంత్ర హోమం, నిత్య పూర్ణాహుతి సేవలు నిర్వహించారు. స్వామివారి కల్యాణానికి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో టెంపుల్ ట్రస్ట్ చైర్మన్ సీహెచ్ కాంతారావు, మురళీధర్‌రెడ్డి, జోగిరాం అగర్వాల్, శ్రీనివాసరావు, నర్సింగ్‌రావు, సురేష్ మంగళ్, రామ్మోహన్‌రావు, శ్రీనివాస్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, స్నేహలత, సునీత, సరిత పాల్గొన్నారు.

వినోభానగర్‌లో..

మౌలాలి: వినాయక్‌నగర్ డివిజన్ వినోభానగర్‌లోని శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో వైభవంగా బ్రహ్మోత్సవాలు జరిగాయి. బుధవారం కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మీ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీజేపీ నాయకులు ఓంప్రకాష్, సర్వేష్‌యాదవ్, సాయిసురేష్, సోమనాథచారి, రమేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



ఓల్డ్ అల్వాల్‌లో స్వామివారి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

హనుమాన్‌కు కరోనా వారియర్ అవార్డు

ఘట్‌కేసర్: బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు, ఘట్‌కేసర్‌కు చెందిన విప్పర్ల హనుమాన్‌ను కరోనా వారియర్ అవార్డు వరించింది. కరోనా సమయంలో ఆయన పేదలకు అందించిన సేవలకు ‘ది లీడర్స్ పేజ్’ స్వచ్ఛంద సంస్థ ఆయనకు అవార్డు అందజేసింది. పట్టణంలో బుధవారం జరిగిన సమావేశంలో ఆ సంస్థ రాష్ట్ర కార్యనిర్వాహణాధికారి నర్సింహయాదవ్ ఆయనకు అవార్డు, మెమొంటో అందజేసి సత్కరించాడు. విజయ్‌కుమార్, లక్ష్మారెడ్డి, మైపాల్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, వీరేశం, విక్రాంత్‌రెడ్డి, శివ, సుభాషిణి, మాధవి, ఆశ, సంతోశ్ తదితరులు పాల్గొన్నారు.

చీర్యాల లక్ష్మీనృసింహ స్వామి సేవలో..

కీసర: చీర్యాల లక్ష్మీనృసింహస్వామి సేవలో బుధవారం తెలంగాణ రాష్ట్ర స్పెషల్ సెక్రటరీ బోయి విజయేందిర, మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమయ్‌కుమార్, జిల్లా అడిషనల్ కలెక్టర్ అభిషేక్ అగస్త్య పాల్గొన్నారు. ఉదయం దేవాలయానికి విచ్చేసిన వీరికి ఆలయ వేదపండితులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. గర్భాలయంలో కొలువైన శ్రీస్వామివారి ప్రత్యేక పూజల అనంతరం ఆలయ వేదపండితులు వారికి స్వామివారి ఆశీర్వచనం, మహాప్రసాదాన్ని అందజేశారు. ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ, ధర్మకర్తశ్రీహరిగౌడ్ స్వామివారి చిత్రపటాలను బహూకరించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 3వ తేదీన తెలంగాణ రైతు దినోత్సవం సందర్భంగా కీసరలోని రైతు వేదిక వద్ద నిర్వహించనున్న కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలించి, సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఆర్డీఓ రవికుమార్, తహసీల్దార్ గౌరివత్సల, కీసర సర్పంచ్ నాయకపు మాధురి, మండల వ్యవసాయాధికారి మాధవిలత తదితరులు పాల్గొన్నారు.



లక్ష్మీనృసింహస్వామి సేవలో రాష్ట్ర స్పెషల్ సెక్రటరీ విజయేందిర



కలెక్టర్ అమయ్‌కుమార్



అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య



కీసరలోని రైతు వేదికను పరిశీలిస్తున్న రాష్ట్ర స్పెషల్ సెక్రటరీ విజయేందిర, కలెక్టర్ అమయ్‌కుమార్ తదితరులు